పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# లంబసింగి ఘాట్ రోడ్డులో లారీ ప్రమాదం

**చింతపల్లిపెన్ పవర్ జూలై 09:-** చింతపల్లి మండలం లంబసింగి ఘాట్ రోడ్డులో ఓ భారీ లారీ ప్రమాదానికి గురైన ఘటన కలకలం సృష్టించింది. బుధవారం ఉదయం నర్సీపట్నం నుండి లంబసింగి వైపు జెసిబి యంత్రాన్ని తరలిస్తున్న లారీ ఘాట్ మార్గంలో అదుపు తప్పిరోడ్డుపక్కకుఒరిగిపోయింది.
అదృష్టవశాత్తు భారీ ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు. లారీ ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ, డ్రైవర్ సురక్షితంగా బయటపడడం ఊపిరి పీల్చుకునేలా చేసింది.
సమాచారం అందిన వెంటనే స్థానికులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇలాంటి ఘాట్ ప్రాంత రహదారుల్లో భారీ వాహనాలుతరలిస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు పాటించకుంటే ప్రమాదాలు మన్నించవని వారు అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతప్రజలుకోరుతున్నారు.



# అప్పన్న భక్తులకు తప్పని తిప్పలు






**అడ్డంగా దోచుకుంటున్న ఆటోలు**
**బస్సులు లేక నడక దారి పట్టిన భక్తులు**
**బస్సులకై పరిగెడుతున్న భక్తులు అదనంగా ఆరు కిలోమీటర్ల నడక తప్పని తిప్పలు**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 9:** గిరి ప్రదక్షణ సందర్భంగా అనుభక్తులకు తిప్పలు తప్ప లేదు. భక్తులు తరలింపు విషయంలో జరుగుతున్న సంఘటనలు అధికారులకు కనువిప్పు కాకపోగా ప్రతి ఏడాది ఏదో ఒక విధంగా భక్తులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సింహాచలం గిరి ప్రదక్షిణ సందర్భంగా ప్రభుత్వ ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ ఏదో ఒక సందర్భంలో అధికారుల నిర్లక్ష్యానికి భక్తులు పడగానే పాటుపడుతున్నారు.
హనుమంతవాక,పెద్దగదిలి, స్కిల్ డెవలప్మెంట్ పరిసర ప్రాంతాల నుండి భక్తులు వివిధ మార్గాల గుండా బిఆర్టిఎస్ చేరుకున్న రోడ్డుకు చేరుకున్న భక్తులు సింహాచలం తొలి పావంచా వద్దకు చేరుకునేందుకు భక్తులు పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సమయానికి బస్సులు రాక ఆటోలు నడవక దొరికిన ఆటోలు భారీ మొత్తంలో నగదు డిమాండ్ చేయడంతో దొరికిన వారు ఆటోలలో ఎక్కువ శాతం నడుచుకుంటూ తిట్టుకుంటూ చనిపోవంచ వద్దకు చేరుకున్నారు.
భక్తుల సేవలో జోన్ 2 కమిషనర్,ఇతర పోలీసు అధికారులు పోలీస్ సిబ్బంది భక్తులకు తగు సూచనలు ఇస్తూ హెచ్చరికలు జారీ చేస్తూ వారి ప్రయత్నాలు చేస్తున్నారు.
భక్తులకు త్రాగునీరు ఆహార పదార్థాలను నిర్వాహకులు అందజేస్తున్నారు దారి పొడవున వివిధ సంఘాల వారు ఏర్పాటుచేసిన పందిళ్లలో అల్పాహారాలు మంచినీరు మజ్జిగ ఇతర ఆహార పదార్థాలు,ఆశ వర్కర్ల, ఎఫ్ ఆర్ యు సెంటర్, ఇతర వైద్యులు సిబ్బంది మెడికల్ క్యాంపులను నిర్వహిస్తూ భక్తులకు పెయిన్ కిల్లర్స్ ఆయింట్మెంట్ టాబ్లెట్లు వైరస్ ప్యాకెట్లను అందజేస్తున్నారు. లివిశ్వాస్ మిత్రమండలి, ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆరిలోవ ప్రెస్ క్లబ్ నెంబర్స్, పలు స్వచ్ఛంద సంస్థలు,నార్త్ షిరిడి సాయిబాబా ఆలయం, భోజనం,ఫలహారం,టీ,కాఫీ, వేడి బాదం మిల్క్,మజ్జిగ లను భక్తులకు అందజేశారు.





# రెవెన్యూ శాఖ ఆదేశాలకు బేఖాతారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రధాన రహదారిలో బినామి నిర్మాణం.



**అరకులోయ పెన్ పవర్ 9** :ప్రభుత్వ అనుమతులు లేకుండా జోరుగా ప్రధాన రహదారిలో వాణిజ్య సముదాయ బినామీ నిర్మాణాలు, ప్రభుత్వ అధికారులు నోటీసులు జారీ చేసిన బేఖాతర చేస్తూ బినామీలు దర్జాగా నిర్మాణాలు చేసుకుంటున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం పెదలబుడు గ్రామపంచాయతీ రవ్వలగూడ గ్రామంలో మారుతి సుజుకి షోరూం ఎదురుగా ప్రభుత్వ అనుమతి లేకుండా, బినామీ నిర్మాణం, ప్రధాన రహదారిలో దర్జాగా నిర్మాణాలు చేపడుతుంటే పంచాయతీ, రెవిన్యూ అధికారుల కన్నెత్తి చూడని పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరకులోయలో పంచాయితీ, రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని. దీనికి నిదర్శనమే రవ్వలగూడ ప్రభుత్వానికిలేని, బినామీ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారూ. ఈ భవనంపై ఫిర్యాదులు చేసిన అధికారులు నోటీసులు జారీ చేశారు. రెండు మూడు రోజులు తర్వాత యధావిధిగా నిర్మాణాలు చేపట్టుకుంటున్నారనీ. ఈ వానిజ్య సముదాయ నిర్మాణం ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఎటువంటి అనుమతులు లేవనీ, నిర్మాణాలు ప్రధాన రోడ్డులో దర్జాగా చేసుకుంటున్నారనీ. పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు వెళ్తేనే మొదటి రోజు నిలుపుదల చేస్తున్నారనీ. తర్వాత రెండు మూడు రోజుల తర్వాత యధావిధిగా నిర్మాణాలు చేసుకుంటున్నారనీ ప్రజా సంఘాల నాయకులు అధికారులు లోపాయి కారిగా నిర్మాణ దారుల దగ్గర్నుంచి ముడుపులు పుచ్చుకొని నిర్మాణాల వైపు కన్నెత్తి చూడని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన రోడ్లో నిర్మాణాలు బినామీ పేర్లతో దర్జాగా చేసుకుంటుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవటంలేదనీ. పలు సంఘాలు ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. తక్షణమే వాణిజ్య సముదాయ భవనంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన




- **సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.**
- **మండల అధ్యక్షురాలు సుంకారి రమ్య.**

**చింతపల్లి పెన్ పవర్ జూలై 09** :-చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలోఉద్యోగ భద్రత, వేతనాల పెంపు కోసం ఔట్సోర్సింగ్ ఉద్యోగులుఆందోళనచేపట్టారు.ఆరోగ్యశాఖలో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఔట్సోర్సింగ్ ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు సుంకారి రమ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం మేము నెలకు కేవలం రూ.13,500 జీతంతో పని చేస్తున్నారు. ఈ జీతంతో కుటుంబాలను పోషించలేకసతమతమవుతున్నాం. తక్షణమే సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి అని కోరారు. సుమారు 8 ఏళ్లుగా వివిధ ఆసుపత్రుల్లో విభిన్న కేటగిరీల్లో విధులు నిర్వహిస్తూ, అనారోగ్య సమస్యలతో బాధపడే రోగులకు అతి తక్కువ జీతాలతో సేవలు అందిస్తున్నామన్న ఆమె కనీసం ఉద్యోగ భద్రత కల్పిస్తేనే తమ పరిస్థితిమెరుగుపడుతుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వనికెల జాన్ బాబు, కూడా బాలరాజు, మాదల దేవేంద్ర, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో బ్యాంక్ ఉద్యోగుల సమ్మె



**చింతపల్లి పెన్ పవర్ జూలై 9:**-దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల్లోని బ్యాంక్ ఉద్యోగులు బుధవారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ వద్ద సమ్మెలో పాల్గొన్నారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుల పిలుపు మేరకు ఈ సమ్మెకు దిగినట్లు ఉద్యోగులుతెలిపారు.తమన్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ ఆందోళన చేపట్టారు.
ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు తమ డిమాండ్లను స్పష్టం చేస్తూ, ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల ప్రైవేటీకరణ, ఎల్ఐసిలో పెట్టుబడులఉపసంహరణనుతక్షణమేనిలిపివేయాలని, అలాగే బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్డిఐ) పెంపును రద్దు చేయాలని వారు కోరారు. ప్రభుత్వ రంగ జనరల్ బీమా కంపెనీలను ఒకే సంస్థగా విలీనం చేయాలని, ప్రభుత్వ సంస్థల్లో తగినన్ని శాశ్వత నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు వ్యవస్థలను రద్దు చేయాలని, నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగులు కోరారు. బడా కార్పొరేట్ల మొండిబకాయిల వసూలుకు కఠిన చర్యలు తీసుకోవాలని, బ్యాంకుల సాధారణ ఖాతాదారులకు సర్వీస్ ఛార్జీలు తగ్గించాలని, జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్టి ఉపసంహరించాలని అన్నారు. తిరోగమన లేబర్ కోడ్లనుఉపసంహరించాలని,కార్మికసంఘాలహక్కులనుఉల్లంఘించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు కె. వెంకటేష్, పి.ఉదయశంకర్, పి. సూర్యకుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చింతపల్లిమండల సర్వ సభ్య సమావేశానికి హాజరుకాని అధికారులు





- **ఎంపీపీ కోరాబు అనూష దేవి అసహనం**

**చింతపల్లి పెన్ పవర్ జులై 9** :- చింతపల్లి మండల ప్రజాపరిషత్తుకార్యాలయంలోమూడు నెలలకు ఒకసారి జరిగేసర్వసభ్యసమావేశానికిఅధికారులుహాజరుకాకపోతే సభ్యులు సమస్యలు ఎవరికి చెప్పాలని స్థానిక ఎంపీపీ కొరాబు అనుషదేవి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరుకాని అధికారులుపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరి గింది. తొలుత ఆర్ డబ్ల్యూఎస్పై జరిగిన చర్చలో తాజంగి గ్రామ పంచాయతీలో ఆదివాసీలు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, జల్ జీవన్ మిషన్ పథకం నిర్మాణం పూర్తికాలేదని సర్పంచ్ మహేశ్వరి సభ దృష్టికి తీసుకొచ్చారు. చింతపల్లి మండల కేంద్రం సాయినగర్, ఐటీడీఏ క్వార్టర్స్కి ఐదు నెలలుగా మంచి నీటి సరఫరా జరగడంలేదని సర్పంచ్ దురియా పుష్ప లత తెలిపారు. పలు గ్రామాల్లో జేజేఎం పథకాల నిర్మాణాల అసంపూర్తిగావున్నాయిని ఎంపీటీసీ సభ్యులు ప్రస్తావించారు. దీనికి ఏఈఈ గడుతూరి స్వర్ణలత సమాధానం ఇస్తూ తాజంగిలో జేజేఎం పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాను. అన్నారు. జేజేఎం నిధులు విడుదలతో కొంత జాప్యం జరగడం వల్ల పనులు పూర్తికాలేదని, పథకం నిర్మాణాలు వేగవంతం చేసేందుకుచర్యలుతీసుకుంటున్నామన్నారు. సాయినగంకి ప్రత్యేకంగా మంచినీటిపథకంనిర్మిస్తున్నామన్నారు.
జాతీయ గ్రామీణ ఉపాది హామి పథకంపై జరిగిన చర్చలో ఉపాది కూలీలకు నాలుగునెలలుగా వేతనాలు చెల్లించలేదని, వేతనాలపై ఎస్ఏ, టీఏల ను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని యర్రబొమ్మలు ఎంపీటీసీ సభ్యుడు. సెగ్గి సత్తిబాబు తెలిపారు.

# అప్పన్న గిరి ప్రదక్షిణ కు

# భారీగా తరలివచ్చిన భక్తులు










**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 9:** సింహచలం దేవస్థానం గిరి ప్రదక్షిణకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు.దారి పొడుగునా గోవింద నామస్మరణం హరినామ స్మరణముతో మారుమ్రోగింది. పగలంతా బాలుడు ప్రతాపం చూపించినప్పటికీ సాయంత్రం వాతావరణం కాస్తచల్లబడింది.
తొలి పావించవద్దు నుండి ప్రారంభమైన స్వామివారి రథం వెంట జనం భక్తిశ్రద్ధలతో వెంబడించి తమ భక్తిని చాటుకున్నారు. మధ్యాహ్నం నుండి ప్రారంభమైన గిరిప్రదక్షిణ రేపు ఉదయం వరకు కొనసాగనుంది.

# కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతాం- సిఐటియు.

**అరకులోయ పెన్ పవర్ 9 :** పాత కార్మిక చట్టాలు అమలు చేయాలని. కనీస వేతనం 26,000 చెల్లించాలనీ. బుధవారం అరకులోయ మండల కేంద్రంలో సిఐటియు యూనియన్ భగత్ రామ్ ఆధ్వర్యంలో సమ్మె నిరసన చేపట్టారు. దేశవ్యాప్త కార్మిక సంఘాలు పిలుపు మేరకు సమ్మెలో భాగంగా పద్మపురం గార్డెన్, గిరిజన మ్యూజియం, కాఫీ హౌస్, పెట్రోల్ బంకులు వర్కర్స్ యూనియన్ సమ్మె చేపట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సమ్మె జయప్రదం చేయాలని పెద్ద ఎత్తున మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించమని తెలిపారు. కేంద్రంలో పాలకవర్గాన్ని మెడలు వంచి కార్మికులకు నష్టం కలిగే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయించే విధంగా పోరాడుతామని. కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న సేవా రంగాలు ప్రభుత్వ రంగాలు ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా కట్టబడుతున్నారని ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఉండవని అన్నారు. దేశంలో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడుతున్నారని. కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా చేయాలని కుట్రతో చట్టాలు రద్దుచేసి దొడ్డిదారిన కరోనా సమయంలో పార్లమెంట్లో 4 లేబర్ కోడ్స్ బిల్లు తీసుకువచ్చిందని తెలిపారు. దేశంలో కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని పోరాడుతుందని అన్నారు. 8 గంటల నుండి 10:00 గంటల వరకు పెంచడం పట్ల కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగంలో పనిచేసిన కనీస వేతనం 26,000 చెల్లించాలని. గిరిజన చట్టాలు హక్కుల్ని పక్కనపెట్టి ప్రైవేటుకరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు




అరుణ్ మాట్లాడుతూ లాభాలు వస్తున్న బ్యాంకులు ప్రైవేటీకరణ చేయాలని కుట్రను అడ్డుకోవాలని పేద ప్రజలు కష్టజీవులు ఎంతో బ్యాంకులు మేలు చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి నాగమ్మ, ప్రాజెక్ట్ నాయకులు వెంకటలక్ష్మి, ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దాడి రాజు, ఆసుపత్రి వర్కర్స్ యూనియన్ నాయకులు రఘు, ఏపీ టూరిజం ఆప్కస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్మ, పిఎసిఎస్ సహకార సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అభిన, మిడ్డేమిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దామోదర్, కన్నమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకట్, బుద్ధు, జిసిసి సోప్ వర్కర్స్ యూనియన్ కమంద్, ఐకెపి వివోఏ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న స్వామి భక్తుల సేవలో కందాళ శ్రీనివాస కుటుంబం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 9:** సింహాచలం దేవస్థాన గిరి ప్రదక్షిణ సందర్భంగా వచ్చే భక్తులకు అల్పాహారం అందించేందుకు ప్రతి సంవత్సరం అప్పన్న గిరి ప్రదక్షిణ సమయంలో రెండు రోజులు ముందుగా హైదరాబాద్ కూకట్ పల్లి నుండి కందాళ శ్రీనివాస్ కేటరింగ్ ఆధ్వర్యంలో వంద మంది కుటుంబ సభ్యులు, సహాయకులతో వచ్చి ఇక్కడే వంటలు అవసరాన్ని బట్టి మూడు నుండి ఐదురకాల అల్పాహారాన్ని భక్తులకు ఉచితంగా అందిస్తున్నారు.

తయారీకి సంబంధించి పాత్రలను వస్తువులు పదార్థాలు హైదరాబాదు నుండి తీసుకుని వచ్చి మహార్పదార్థము స్వయంగా భార్య తయారు చేసి భక్తులకు అందజేస్తున్నారు. వారి ఆదాయంతో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నామని కందాల శ్రీనివాస్ తెలియజేశారు.

## 71 వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**గాజువాక: పెన్ పవర్,( జూలై 09:** మహా విశాఖ నగరపాలక సంస్థ 71వ వార్డు కుంచుమాంబ కాలనీలో సూపరిపాలన తొలి అడుగు మరియు వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు.. వార్డ్ కార్పొరేటర్ రాజాన రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం చిన్నభిన్నం చేసిందని అన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అలాగే వార్డులో సుమారు 80 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మరియు సీసీ కాలువల నిర్మాణం నిమిత్తము శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్, రౌతు శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, నరసింహ పాత్రుడు, గంధం శ్రీనివాసరావు, గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న చింతపల్లి యూనియన్ బ్యాంక్ సిబ్బంది



**స్టాఫ్ రిపోర్టర్,చింతపల్లి/ గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై 9:** అఖిలభారత బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్( ఏఐబిఈఏ) యూనియన్ పిలుపుమేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో గల యూనియన్ బ్యాంక్ వద్ద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది కె.వెంకటేష్,పి.ఉదయ శంకర్, పి.సూర్యకుమార్,టెంపరరీ వర్కర్లు మరియు బిజినెస్ కరస్పాండెంట్స్ మహేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకి వైద్య పరీక్షలు,అవగాహన కార్యక్రమం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 9:** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల నిర్వహించే విధంగా ఈ నెల కూడా నిర్వహించబడింది. ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రతి గర్భిణీ స్త్రీకు పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించడమేకాక, అవసరమైన రక్తపరీక్షలు కూడా చేయబడినట్లు ఆరోగ్య కేంద్ర అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు డాక్టర్ ఎస్కె. ఖాదర్ మస్తాన్ వలి గర్భిణీ స్త్రీల వైద్య తనిఖీలు నిర్వహించారు. ప్రతి గర్భిణీ స్త్రీ తగినంత శ్రద్ధతో వైద్యసేవలు పొందుతూ, తప్పనిసరిగా ఆసుపత్రిలోనే పురుడు పోసుకోవాలన్న సూచనలను ఆయన అందించారు.అలాగే ఆరోగ్య పరివేక్షకుడు యన్.త్రినాథరావు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య విద్యను బోధిస్తూ, గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీకి ఐరన్ మరియు కాల్షియం మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత మహిళల్లో సురక్షిత మాతృత్వంపై అవగాహన పెరిగే అవకాశం ఉందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు.

## కళ్యాణ మండపాలు బుకింగ్ అంతా పారదర్శకంగా ఉండాలని ఆన్లైన్ బుకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్నం జూలై 9 :** వి ఎం ఆర్ డి ఎ కి చెందిన అన్ని రకాల కళ్యాణ మండపాలు బుకింగ్ విధానం అంతా పారదర్శ కంగా ఉండాలనే ఉద్దేశ్యం తో ఆన్లైన్ బుకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని విఎంఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. బుధవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ బాలల థియేటర్ లో ఆన్లైన్ బుకింగ్ విధానా న్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడు తూ వి ఎం ఆర్ డి ఎ కి చెందిన అన్ని ఫంక్షన్ హాళ్లు ఆన్లైన్ లో ఉంచుతున్నామని, ప్రజలకు అవసరమైన తేదీల్లో ఆన్లైన్ లో చూసుకొని బుక్ చేసుకునే సదుపాయం కల్పించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఎ కార్యదర్శి మురళీ కృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గంటాతో ఆనందపురం తహశీల్దార్ మర్యాదపూర్వకంగా భేటీ

**బిమిలి , పెన్ పవర్,జులై 9 :** ఆనందపురం తహశీల్దార్ గా నియమితులైన సూరిశెట్టి శ్రీనుబాబు బుధవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆనందపురం తహశీల్దార్ గా తోట శ్రీవల్లికి జిల్లా కలెక్టర్ గతంలో పోస్టింగ్ ఇచ్చిన విషయం విదితమే. అవినీతి ఆరోపణలున్న ఆమెను కనీసం మాట మాత్రంగానైనా చెప్పకుం డా కీలకమైన ఆనందపురం తహశీల్దార్ గా నియమించడం పట్ల గంటా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో జిల్లా కలెక్టర్ ఆమె పోస్టింగ్ రద్దు చేసి.. భీమిలి డెప్యూటీ తహశీల్దార్ గా పని చేస్తున్న శ్రీనుబాబును పదోన్నతిపై ఆనం దపురం తహసిల్దార్ గా నియమించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనుబాబును అభినంది స్తూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆనం దపురం పరిసరాల్లో ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని గంటా



శ్రీనివాసరావు పేర్కొన్నారు. రెవిన్యూ విషయా ల్లో ప్రజలకు న్యాయం చేయాలన్నారు.

## పామాయిల్ సాగుతో రైతుకు అధిక దిగుబడులు....





రాష్ట్ర పామాయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైల పోతురాజు....

**నాతవరం,పెన్ పవర్ (జూలై 09):** ఫామ్ ఆయిల్ సాగులో రైతులు అధిక దిగుబడిన సాధించవచ్చునని రాష్ట్ర పామాయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైల పోతురాజు అన్నారు.బుధవారం మండలంలో గల వలసంపేట పంచాయతీలో గల ధారాలమ్మ తల్లి గుడి వద్ద పామ్ ఆయిల్ విస్తరణ మహోత్సవం పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ ఎకరానికి ఫామ్ ఆయిల్ సాగుపై సంవత్సరానికి లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని,అలాగే దళారి,దోపిడీ లేని పంట ఒక పామ్ ఆయిల్ సాగేనని ఆయన అన్నారు.జిల్లా ఆయిల్ ఫామ్ రైతు సంఘం అధ్యక్షులు పివి సీతారామరాజు మాట్లాడుతూ నీటి వసతి కలిగిన రైతులు అందరూ ఫామ్ ఆయిల్ పంటను నాటి అందులో ఒక్క,జాజి మరియు పిప్పళ్లు వంటి అంతర పంటలు వేసుకోవడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు.పతంజలి ఫుడ్ సీనియర్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏడాదికి రెండుసార్లు ఆదాయం వచ్చే పంట ఫామ్ ఆయిల్ సాగేనని రైతుల తెలుసుకోవాలని అన్నారు.ఏటా పామ్ ఆయిల్ సాగుతో రైతులు లాభాలు అర్జించడంతో నాతవరం మండలంలో రోజురోజుకు పామాయిల్ సాగు విస్తీర్ణం పెరుగుతుందని అన్నారు.అనంతరం పామ్ ఆయిల్ సాగు యాజమాన్య పద్ధతులు,ఎరువుల వాడకం తదితర అంశాలపై ఈ అవగాహన సదస్సులో వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు,వలసంపేట సర్పంచ్ ఇటం శెట్టి శ్రీనివాసరావు, కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ కే.రమేష్ ఏ.నాగేశ్వరరావు,రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు మెగా పేరెంట్స్ మీటింగ్ అవసరమా?

- తక్షణమే ఉపాధ్యాయులను నియమించండి
- గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 9:** పాఠశాలలు తిరిగి ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇప్పటికీ మారుమూల ప్రాంతాల్లో ఉపాధ్యాయుల కొరత దాదాపు అలాగే ఉండడం పట్ల గిరిజన విద్యార్థి సంఘం (జి.ఎస్.యు) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉపాధ్యాయులు లేని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం దేనికి సంకేతమని ప్రశ్నిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మండిపడింది. బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడిన గిరిజన విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి బూడిదే మాధవరావు మాట్లాడుతూ, “మా ఆదివాసీ పిల్లల ప్రాణాల మీద, చదువు మీద ఈ ప్రభుత్వానికి శిత్తశుద్ధి లేదు. ఇప్పటికీ మారుమూల గ్రామాల్లోని పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించకపోవడం నిందనీయం” అన్నారు.గత నెల పెదబయలు మండలంలోని ఎంపీపీ, ఆశ్రమ, జీపీఎస్ పాఠశాలలను సందర్శించిన సంఘం నాయకులు అక్కడ ఉపాధ్యాయుల కొరతను గుర్తించారని, సంబంధిత అధికారులకు పలు మార్లు తెలియజేశామన్నా సరైన స్పందన లేకపోయిందన్నారు. పెదబయలు మండలంలోనే 29 మంది ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నట్టు గుర్తించామన్నారు.మరి మిగతా 10 మండలాల్లో పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చని పేర్కొన్నారు.త్వరలో కలెక్టర్, ఐటిడిఏ పీఓ వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని వెల్లడించిన మాధవరావు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి, డిఇఓలు స్వయంగా పాఠశాలలు సందర్శించి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కీరసాని కిషోర్, డివిజన్ అధ్యక్షుడు మణుగూరు బాబుజి, పెదబయలు మండల అధ్యక్షుడు బోయిని అనిల్ తదితరులు పాల్గొన్నారు. “పాఠశాలల్లో ఉపాధ్యాయుల్లేకుండా పేరెంట్స్ మీటింగ్‌లు ఎందుకు? విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కావాలంటే తక్షణమే ఉపాధ్యాయుల నియామకం జరగాలి” అని సంఘం స్పష్టం చేసింది.

## సుపరిపాలన కూటమితోనే సాధ్యం

- వార్డ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం





**గాజువాక: పెన్ పవర్, జూలై 09:** సుపరిపాలన కుటమి తోనే సాధ్యమని వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర్ లో ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కూటమితోనే సాధ్యమని, సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సాగి విజయరామరాజు, సెక్రెటరీ బోట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజ్, సీనియర్ నాయకులు పావాడ వెంకట రమణమూర్తి, వై నాగేశ్వరరావు, జాన్ రమేష్, కళ్యాణ చక్రవర్తి, రామకృష్ణ, ఆర్పీ దీప, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల నిరసనతో దద్దరిల్లిన ముంచంగిపుట్టు






- కార్మిక చట్టాలు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటి కరణను వ్యతిరేకిస్తూ నిరసన.
- నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.
- సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా కార్మికులకు 26వేల రూపాయలు కనీస వేతనం చెల్లించాలి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 09.** కార్మికుల నిరసనతో ముంచంగిపుట్టు మండల కేంద్రం దద్దరిల్లింది. కార్మిక సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నూతన కార్మిక చట్టాలు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చర్యలను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ అతిధి గృహం నుండి స్థానిక కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ.. అఖిలభారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె చేయాలనే పిలుపుమేరకు నిరసన తెలుపుతున్నామని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు తక్షణమే రద్దు చేయాలని, స్కిమ్ వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా 26వేల రూపాయల చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, కార్మికుల కొరకు ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన యాప్ లను రద్దు చేయాలని, నల్ల చట్టాలు వెంటనే రద్దు చేయాలని అన్నారు. కార్మిక సంఘాల సంక్షేమానికి పెద్దపీట వేయాలని, లేకుంటే భవిష్యత్తులో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు. తదనంతరం సిఐటియు మండల కార్యదర్శి శంకర్రావు మాట్లాడుతూ.. కార్మికులపై భారం మోపిన లేబర్ కోడ్ లను తక్షణమే మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని, యాప్ ల పేరుతో కార్మికులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఈశ్వరమ్మ మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని,



చాలీచాలని జీతాలతో కుటుంబాలు పోషించుకోవడం కష్టంగా ఉందన్నారు. తమ డిమాండ్లను పరిగణలో తీసుకొని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎం ఎం శ్రీను, భీమరాజు, నర్సింగ్, గాసిరందొర, రామదాసు, విజయ, ఎస్ పార్వతి, కే శాంతమ్మ, జయసుధ, సత్యవతి, పార్వతమ్మ, కుమారి, గణపతి, బాలన్న, బాలకృష్ణ, చంద్ర, అంగన్వాడి,ఆశ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధికి పిఎఐ తోడ్పాటు

- మండల అభివృద్ధి అధికా రి వి సత్యనారాయణమూర్తి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 09.** ముంచంగిపుట్టు మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0 కార్యక్రమం నిర్వహించామని, పంచాయతీల అభివృద్ధికి పిఎఐ తోడ్పాటు అందిస్తుందని మండల అభివృద్ధి శాఖ అధికారి వి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. మండల స్థాయి అధికారులు మరియు సచివాలయం డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు,పంచాయతీ కార్యదర్శులు ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించమన్నారు. దీనిలో భాగంగా పంచాయతీ పరిధిలో ఏ రంగంలో వెనుకబడి ఉందో పిఎఐ ద్వారా ప్రగతి సాధించుటకు తద్వారా పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు. అన్ని శాఖల అధికారులు విధిగా ఖచ్చితమైన ప్రోగ్రెస్ రిపోర్ట్ అందజేయలని, కార్యక్రమంలో చర్చించిన విషయాలను ప్రగతి యాప్ నందు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాల సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని రెడ్ క్రాస్ శాశ్వత భవనం కొరకు రాష్ట్ర శాఖకు వినతి






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత భవనం నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని రాష్ట్ర శాఖకు గవర్నర్ సమక్షంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ వై డి రామారావు కు అల్లూరి సీతారామరాజు జిల్లా బృందం వినతి పత్రం అందజేశారు. బుధవారం విజయవాడలో గల తుమ్మనపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఆరవ వార్షిక సర్వసభ్య సమావేశానికి జిల్లా బృందం హాజరైనన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ నజీర్ పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీలో సీజనల్ వ్యాధుల పట్ల, సికెన్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి మీ ఇంటికి మీ డాక్టర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రజలకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. రక్తపు నిలువలు పెంచి ప్రాణాపాయంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రెడ్ క్రాస్ సొసైటీ ఎంతగానో కృషి చేస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ గంగరాజు ప్రధాన కార్యదర్శి జి.గౌరీ శంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు,కోశాధికారి సూర్యారావు, సభ్యులు సంజీవరావు,రవి,శ్రీనివాస్, ప్రసాద్, విజయలక్ష్మి, కృపారావు, సుబ్రహ్మణ్యం జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి.

- ప్రతి ఒక్కరు ఒకటికి మించి మొక్కలు నాటి పెంచండి
- శీతోష్ణస్థితి వేడెక్కడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి
- తల్లికి వందనం పేరుతో మొక్కలు నాటండి
- డాక్టర్ శ్వేత, డెర్మటాలజిస్ట్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జూలై 09 :** ప్రతి ఒక్కరు ఒకటికి మించి మొక్కలు నాటి పెంచండి అని డెర్మటాలజిస్ట్ డాక్టర్ శ్వేత పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం విశాఖపట్నం జిల్లా, ఎంవిపి కాలనీ లోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ విద్య సంస్థలో మొక్కలు నాటిన అనంతరం ఆమె విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి శీతోష్ణస్థితి వేడెక్కకుండా చూడాలని కోరారు. చెట్లను కాపాడండి ప్రాణవాయువుని పెంపొందించండి అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరులను కాపాడాలని కోరారు. తమ కుటుం బంలో ఉన్న వారందరికీ పర్యావరణ పరిరక్షణ, ఒక సారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వల్ల వచ్చే వ్యా ధుల గురించి వివరించాలని చెప్పారు

ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ హెడ్ మిస్ట్రెస్ జాస్లిన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకటికి మించి మొక్కలు నాటాలని కోరారు. పర్యావర ణ హితంగా జీవించాలన్నారు. సమస్త జీవరా శిని కాపాడాలి అని విస్తృత ప్రచారం నిర్వహిం చాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం మాట్లాడుతూ పండ్లు జాతి, పక్షులు గూళ్ళు పెట్టుకునె, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటి వనాలు పెంచాలని కోరారు. భూమి మీద ఏ జీవి అంతరించినా దాని దుష్ప్రభావం మానవాళి మీద పడుతుంద న్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, డాక్టర్ జనపరెడ్డి లిఖిత, యాక్షన్ ఎయిడ్ కర్ణాటక సంస్థ ఫెసిలిటేటర్ ఐ కృష్ణకు మారి, గ్రీన్ క్లైమేట్ టీమ్ సంస్థ కోఆర్డినేటర్ జె రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి చిన్నారికి ఆధార్ నమోదు

**ఐటిడిఏ ఇంచార్జి పిఓ,**

**జెసి డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ**

**స్టాఫ్ రిపోర్టార్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 9:** ప్రతి చిన్నారికి తప్పని సరిగా ఆధార్ నమోదు చేయాలని ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశించారు.బుధవారం ఐటిడిఏ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయం, ఐసిడిఏస్,పిఎంయు అధికారులతో చిన్నారులకు ఆధార్, జనన ధృవీ కరణ పత్రాలు జారీపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో 4765 మంది పిల్లలకు ఆధార్ కార్డులు, 3484 మందికి జనన ధృవీ కరణ పత్రాలు లేవన్నారు.ఈనెలాఖరు లోగా ఆధార్ లేని చిన్నారులకు ఆధార్ జారీ చేయాలని సూచించారు.జనన ధృవికరణ పత్రాలు జారీకి సచివాలయం కార్యదర్శి, విఆర్ఓ,ఆర్ఐ, తాహాశీల్దారులు సమన్వయంతో జనన దృ వీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు.ఆధార్ నమోదుకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు డబ్బులు



చెల్లించాలని, మధ్య వర్తులు డబ్బులు చెల్లించకూడదన్నారు. ఈ




సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వేంకటేశ్వరరావు,గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి 2.ఎస్.కుమార్,జిఎస్ డబ్ల్యూఎస్ జిల్లా సమన్వయ కర్త కె. సునీల్, జి.మాడుగుల సిడిపిఓ కె.బిహెచ్. ఎం. మణి, పి ఎం యు అధికారి రాజేష్, ఆధార్ కో ఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రభుత్వం కరపత్రాన్ని విడుదల

- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సులు





**పద్మనాభం. పెన్ పవర్, జులై 09 :** ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సర్వీసును అమలు చేస్తున్నామని నియోజక వర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అయినాడా. బి.ఆర్ తాళ్లవలస గ్రామాల్లో బుధవారం చేపట్టిన సూపర్ పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పాల్గొని మాట్లాడారు ముందుగా ఐనాడ గ్రామంలో ముందుగా రాజరాజేశ్వరి అమ్మవారు ఆలయం లో దర్శనం తీసుకొని అక్కడ నుంచి ప్రారంభిం చారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చే సిన సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రభుత్వం కరపత్రాన్ని విడుదల చేశారు ప్రతి ఇంటికి పంపి ణీ చేశారు అనంతరం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక నాయకుల సమస్యలు వివరించారు ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లీలావతి కుమారుడు అనిల్ సమస్యలను వివరించారు. గ్రామంలో ఎప్పటినుంచోడిపైన ఏతపేట తాగు నీటి సమస్య ఉందని అన్నారు. రేవి డి నుంచి కోరాడ బితాల వలస మీదుగా అయినాడు కలుపుకొని ఉన్న రహదారిని అభివృద్ధి చే యాలని దీనివల్ల ఎన్నో సమస్యలు ఎదుర్కొం టున్నామని వివరించారు. అనంతరం బి తాలవలసలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆ గ్రామానికి చెందిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కే రమణ. మా గ్రామం నుండి విజయనగరం జిల్లా జొన్నడ గ్రామానికి పోవుటకు డిసిఎంఎస్ గ్రాంట్ కింద 70 లక్షలతో ఆ పనులు నిర్వహించడానికి ప్రతి పాదనలు పంపించామని అందుకు మంజూరు చేయాలని కోరారు. అన్ సేటిల్ విలేజ్ కింద ఉన్న గ్రామాన్ని 2015 లో ప్రభుత్వ అధికారుల చే సర్వే చేయించి రైతులకు అప్పగించారు అప్పట్లో కొంత భూభాగం ఉండిపోయిం దని దాన్ని కూడా పూర్తి చేసి రైతులకు ఇవ్వాలని ఆయన కోరారు. 1983 నుండి నేటి వరకు మా గ్రామం టిడిపి పార్టీకి ఎన్నికల్లో ఎప్పుడు మెజార్టీ ఇచ్చింది అన్నారు దానికి స్పందించిన గంట శ్రీనివాసరావు

## ఇల్లు లేని పేదలకు మూడు సెంట్ల స్థలం, ఇళ్ల పట్టాలు

- ప్రభుత్వం జీవో నెం. 23 ప్రకారం చర్యలు
- తహశీల్దార్ టి. రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జూలై 9:** మండలంలోని ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం మూడు సెంట్ల స్థలంతో పాటు ఇళ్ల పట్టాలు మంజూరు చేయనుందని తహశీల్దార్ టి. రామకృష్ణ తెలిపారు. అందరికీ ఇల్లు కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల గృహ నిర్మాణ పథకాలలో లబ్ధి పొందినవారు అర్హులుగా పరిగణించబోరని స్పష్టం చేశారు.అలాగే, మండలంలో సొంత స్థలం కలిగిన వారు కూడా ఈ పథకం లబ్ధికి అర్హులుకావన్నారు. అర్హులైనవారు తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.జీవో నెంబర్ 23 ప్రకారం ఈ ఇళ్ల పట్టాల మంజూరు జరుగుతుందని, అర్హుల వివరాలను వీఆర్వో లాగిన్ ద్వారా తహశీల్దార్ లాగిన్‌కు పంపించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.వీఆర్వోలు తమ లాగిన్లలో ఉన్న రేషన్ కార్డులు, కుల మరియు ఆదాయ ధృవపత్రాలను సకాలంలో సరి చూసుకుని పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ సీతారాం, రీ–సర్వే డీటీ దుమంతి సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షిణ రథం ప్రారంభం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జులై 09 :** సింహాచలం తొలి పావంచల దగ్గర గిరి ప్రదక్షిణ రథాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు, విశాఖ ఎంపీ ఎం.భరత్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్ప లనాయుడులతో కలిసి దేవస్థానం వంశపారం పర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజు జెండా ఊపి బుధవారం ప్రారంభించారు. స్వామి వారి రథం కొండ చుట్టూ 32 కిలో మీటర్ల దూరం ప్రయా ణించి మళ్లీ తొలి పావంచల వద్దకు చేరుకుం టుంది. మార్గ మధ్యలో భక్తుల పూజలు అందుకుంటూ రథం ముందుకు సాగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ వల్ల భూ ప్రదక్షిణ చేసిన పుణ్యం దక్కుతుందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని.. దేవస్థానం, జీవీఎంసీ, పోలీస్ తదితర అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా గిరి ప్రదక్షిణ విజయవం తం చేస్తామని చెప్పారు. దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు, కార్పొరేటర్ పి.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# స్ప్రేయింగ్ శత శాతం జరిగితేనే మలేరియా నిర్మూలన సాధ్యం.

- సందర్శించిన కన్సల్టెంట్.
- రామచంద్ర.



**గుమ్మలక్ష్మీపురం 09. పెన్ పవర్.** స్ప్రేయింగ్ శత శాతం జరిగితేనే మలేరియా నిర్మూలన సాధ్యమని రాష్ట్ర మలేరియా కన్సల్టెంట్ రామచంద్ర అన్నారు.బుధవారం నాడు గుమ్మ లక్ష్మి పురం మండలం లోని నోంద్రుకోన గ్రామంలో జరుగుతున్న రెండవ విడత స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని సందర్శించి స్ప్రేయింగ్ జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు.అనంతరం కల్లటి గ్రామం,జోబగూడ, చింతమానుగూడ,కేదారిపురం గ్రామాలలో జరుగుతున్న స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు.పిదప గుమ్మ లక్ష్మి పురంలోని పిటీజి హాస్టల్ ను సందర్శించిహాస్టల్ లోని సిక్ రూమ్,హాస్టల్ రూమ్ లను తనిఖీ చేసి వాటికి మెష్ లు బిగించాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు.ఇప్పుడు జరుగుతున్న,మరియు మొదటిరౌండ్ లోజరిగిన అన్ని గ్రామాలను ఆయన చూసారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ,సబ్ యూనిట్ ఆఫీసర్ మోహన్, సూపర్ వైజర్ అప్పల నాయుడు,ఎమ్ ఎల్ హెచ్ పి రతిదేవి వార్డెన్ హేమలత,ఏ ఎన్ ఎమ్ రమ ఆశాలు వర్కర్లు. తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపుల నిందితులకు 1సం,సాధారణ జైలు, జరిమానా

- విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 09 :** విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో 2021సం. లో నమోదైన వరకట్న వేధింపుల కేసులో నిందితులు ముగ్గురికి ఒక సం. సాధా రణ జైలు, రూ.51వేలు జరిమానా విధిస్తూ విజయనగరం జె.ఎఫ్.సి.ఎం. (స్పెషల్ మొబైల్ కోర్టు) న్యాయమూర్తి కుమారి పి. బుజ్జి తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవింద రావు జూలై 9న తెలిపా రు.వివరాల్లోకి వెళ్ళితే.విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం చినబూరాడపేట గ్రామానికి చెందిన యడ్ల మహలక్ష్మికి గజపతి నగరంకు చెందిన ఎన్ని రామకృష్ణతో 2019సం. లో వివాహం జరిగిందని, వివాహ సమయంలో రూ.8 లక్షలు కట్నం, 4 తులాలు బంగారు వస్తు వులను, రూ. 50వేలు సారిసామాన్లు కానుకగా తన కన్నవారు ఇచ్చినారని, వివాహం అనంత రం భర్త ఎన్ని రామకృష్ణ, అతని తల్లిదండ్రులు చిన్నయ్య, సత్యవతిలు అదనంగా మరో రూ.2 లక్షలు కట్నంగా తీసుకురావాలని ఫిర్యాదిని శారీరకంగా, మానసికంగా వేధింపులకు పాల్పడ డంతో మహిళా పోలీసు స్టేషనులో జులై 19 తేదిన ఫిర్యాదు చేసారు.యడ్ల మహాలక్ష్మి ఇచ్చి న ఫిర్యాదు మేరకు అప్పటి మహిళా పిఎస్ ఎస్ఐ బి.గణేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, నిందితులను అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. కోర్టు విచారణలో భర్త ఎన్ని రామకృష్ణ (ఎ-1), అత్త ఎన్ని సత్యవతి (ఎ-2) మరియు మామ ఎన్ని చిన్నయ్య (ఎ-3) వరకట్న వేధింపులకు పాల్ప డినట్లుగా రుజువు కావడంతో నిందితులు ము గ్గురికి ఒక సం.సాధారణ జైలు, రూ.51 వేలు జరిమానా విధిస్తూ విజయనగరం జె.ఎఫ్.ఎం. సి. (స్పెషల్ మొబైల్ కోర్టు) న్యాయమూర్తి పి.బుజ్జి గారు తీర్పు వెల్లడించారని మహిళా పిఎస్ డిఎస్పీ తెలిపారు. ఈ కేసులో పోలీసు వారి తరుపున ఎపిపి వి.విజయలక్ష్మి వాదనలు వినిపించగా, కేసును అప్పటి ఎస్ఐ బి. గణేష్ దర్యాప్తు చేయగా, కోర్టు కానిస్టేబులు వై. పూర్ణ సాక్షులను సకాలంలో కోర్టు లో హాజరుప ర్చారని మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవింద రావు తెలిపారు.

# సిఐటియు ఆధ్వర్యంలో అఖిల భారత సమ్మె...




**గుమ్మలక్ష్మీపురం జూలై 09. పెన్ పవర్.** మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం నాడు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలాగే అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,పెన్షన్, పీఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.రమణ,గిరిజన సంఘం కోశాధికారి మండంగి.రమణ, సిపిఎం మండల బాధ్యులు గౌరీశ్వరరావు.తదితరులు పాల్గొన్నారు.

# శక్తి టీమ్స్ మరింత విస్తృతంగా పని చేయాలని నేరాల నియంత్రణకు నేర ప్రవృత్తి గల కలిగిన వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలి






- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో,పెన్ పవర్,విజయనగరం, జూలై 09 :** విజయనగరం జిల్లాలో వివిధ పోలీసు స్టేషను ల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో జూలై 9న జిల్లా పోలీసు కార్యాలయంలో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ ఉందల్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న గ్రేవ్,
నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎన్., పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, రోడ్డు ప్రమాద కేసులను, లాంగ్ పెండింగు కేసులను సమీక్షించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ మాట్లాడుతూ - ప్రజల కు శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు శక్తి టీమ్స్ మరింత విస్తృ తంగా పని చేయాలన్నారు. కళాశాలలు, పాఠశాలల్లోవిద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్సు టెక్నిక్స్ నేర్పించేందుకు శక్తి వారియర్స్ టీమ్స్
ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు.
అదృశ్యం కేసుల్లో వ్యక్తులను ట్రేస్ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో ఆటో డ్రైవర్ల వివరాలు సేకరించి, నేర ప్రవృత్తి కలిగిన ఆటో డ్రైవర్లుపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. కళాశాలలు, స్కూల్లో ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేసేందుకు సంబంధిత పోలీసు అధికారులు ఈగల్ బృందాలకు సహకారాన్ని అందించాలన్నారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలపై పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. పోలీసు స్టేషనుకు
వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, స్టేషనులో ఫిర్యాదుదారులు వేచి ఉండకుండా చూడాలన్నారు.హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, ప్రతీ వారం వారిని స్టేషనుకు పిలిపించి, కౌన్సిలింగు నిర్వహించాలన్నారు. రిపీటెడ్ గా నేరాలకు పాల్పడే నిందితులపై హిస్టరీ షీట్లును ప్రారంభించాలని, వారి కదలి కలపై నిఘా పెట్టాలన్నారు. కులాలు, మతాలు, రాజకీయ పార్టీల వివాదాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి, సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేరాలు జరగకుండా రాత్రి పెట్రోలింగు, గస్తీని ముమ్మరం చేయాలని, గస్తీకి వెళ్ళే పోలీసు సిబ్బంది తప్పనిసరిగా లారీ, టార్చ్ లైట్లు, విజిల్ ఉండాలని, వాహనా లకు సైరన్ ఉండే విధంగా చూడాలన్నారు. గస్తీ సమయాల్లో దేవాలయాలు, చర్చిలు, మసీదు లు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయలపై ని ఘా పెట్టాలన్నారు. జాతీయ రహదారిపై ప్రమా దాలు జరగకుండా హైవే పెట్రోలింగు వాహనాలు
చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారిపై వాహనాలు పార్కింగు చేయకుండా చూడాల న్నారు. 112/శక్తి ఎస్.ఓ.ఎస్.కు వచ్చే కాల్స్ పట్ల స్పందించాలని, సకాలంలో సంఘటనా స్థలంకు చేరుకొని, సమస్యలను పరిష్కరించా లన్నారు.గంజాయి అక్రమ రవాణ నియంత్రణపై దృష్టి పెట్టాలని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులు వద్ద నిరంతరం వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.వివిధ పోలీసు స్టేషన్లులో నమోదై, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, ఎన్డీపిఎస్, మిస్సింగు, 194 బి.ఎన్. ఎస్. కేసులు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉండుటకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తు పూర్తి చేయుటకు అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ దిశా నిర్దేశం చేసి, గ్రేవ్ కేసుల్లో 60 రోజుల్లోగా అభియోగ పత్రాలు దాఖలు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.వివిధ రకాలైన పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహించి, గంజా యి, చోరీలు నియంత్రించుటలోను, లోక్ అదా లత్లో ఎక్కువ కేసులను డిస్పోజ్ చేయుటలోను, దర్యాప్తు కేసులను తగ్గించుటలోను, సిసిటిఎన్ ఎస్లో కేసుల వివరాలను సకాలంలో అప్లోడ్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికా రులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి జి.భవ్య రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రింతాడ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మేగా పెరెంట్-టీచర్ మీటింగ్ ఏర్పాట్లు పరిశీలన

**రింతాడ:,పెన్ పవర్,** మండలంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించనున్న మేగా పెరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) ఏర్పాట్లపై బుధవారం జీకే వీధి మండల తాహసిల్దార్ టి. రామకృష్ణ పరిశీలించారు.ఈ కార్యక్రమానికి పాఠశాలలో చదువుతున్న మొత్తం 756 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. సమావేశానికి ముందుగా పోగ్రాస్ కార్డులు టీచర్లు నింపుతూ, ఏర్పాట్లను తుది దశకు తీసుకెళ్తున్నారు. పారంపర్య సంస్కృతికి అనుగుణంగా విద్యార్థులు కల్చరల్ ప్రదర్శనలకు సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్య అతిథులందరికి ప్రత్యేకంగా విందుభోజనం ఏర్పాటవుతోంది.ఈ సందర్భంగా విద్యా ప్రగతిపై తల్లిదండ్రులకు ఉపన్యాసాలు, చర్చలు నిర్వహించాలని నిర్ణయించారు.ఇటీవల ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం వివరాలు కూడా ఈ



కార్యక్రమంలో తెలియజేయనున్నారు. విద్యార్థులు నూతన వస్త్రాలతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఆదేశాలు జారీ అయ్యాయి.ఈ కార్యక్రమం విద్యార్థుల అకాడమిక్ అభివృద్ధి, తల్లిదండ్రుల భాగస్వామ్యం, పాఠశాల అభివృద్ధికి సకారాత్మక దిశగా ముందుకెళ్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చింతపల్లిలో కార్మికుల సమ్మె విజయవంతం



**చింతపల్లి పెన్ పవర్ జూలై 09 :-** చింతపల్లి మండల కేంద్రంలో అన్ని రంగాల కార్మికులతో కలిసి భారీ ర్యాలీనిర్వహించారు.కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు పాంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ సంఘాల సమ్మె నేపథ్యంలో సీఐటీయూ మండల కార్యదర్శి సాగిన చిరంజీవి ఆధ్వర్యంలో అనంతరం పాత బస్టాండ్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాంగి ధనుంజయ్ మాట్లాడుతూ "కేవలం కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చేందుకు మాత్రమే లేబర్ కోడ్లు తీసుకొచ్చారు. వీటి అమలుతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. వేతనాలు, హక్కులు అడిగే హక్కు లేకుండా పోతుంది. సంఘంపెట్టుకునేస్వాతంత్ర్యం హరించబడుతుంది. కనీసంగానిరసనతెలియజేసే అవకాశం కూడా ఉండదు. ఇది కార్మికుల శ్రమను దోచుకునే కుట్ర అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు, కార్మికులు ఓటు వేసి గెలిపించిన ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు మద్దతు ఇస్తోంది. నిజంగా కార్మికుల సంక్షేమం కోరుకుంటే కనీస వేతనాలను అమలు చేయాలి. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి. రిటైర్మెంట్ సౌకర్యాలను కల్పించి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చే చట్టాలు కార్మికులను అన్యాయం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలు పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ వంటి హక్కులను కూడా ఇవ్వకుండామోసపూరితంగా వ్యవహరిస్తున్నాయని ధనుంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా నాయకులు పెంటమ్మ, రాములమ్మ, ఆస్పత్రి స్వీపర్ల యూనియన్ నాయకుడు ఈశ్వరరావు, మిడ్ డే మీల్ నిర్వాహకురాలు లక్ష్మి, ఆటో యూనియన్ అధ్యక్షుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, పంచాయతీ సిబ్బంది, ఆసుపత్రి స్వీపర్లు, బ్యాంకింగ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై సమ్మెను విజయవంతం చేశారు.



# 65వ వార్డ్ వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం





**గాజువాక పెన్ పవర్, జూలై09 :** జీవీఎంసీ 65 వార్డు వైసిపి అధ్యక్షుడు మద్దాల అప్పారావు ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి , 64వ వార్డు అధ్యక్షుడు ధర్మాల శీను విచ్చేసినారు. దేవన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం కాలంలో కూటమి చేసిన మోసాలను కార్యకర్తలకు వివరిస్తూ బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ అనే కార్యక్రమం కార్యకర్తలు నడుమ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి 65 వార్డ్ వైసీపీ కమిటీ నాయకులు నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్, మంగు నాయుడు,కంబాల తాతారావు,జానా సతీష్, అర్జున్, తారక్, సంపత్,పుష్ప, తెరుకూటి రాంబాబు, పలపాల రాంబాబు,నారాయణమూర్తి,కృష్ణ రెడ్డి,పోలీస్ శ్రీను, విఘ్నేష్, అనిల్, 65వ వార్డ్ గౌరీ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం పనుల పై ఎంపీడీవో సమీక్ష



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 9:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు బుధవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఫారం ఫండ్ నిర్మాణం గురించి, హార్టికల్చర్ ద్వారా మొక్కల పెంపకం, కంపోస్ట్ పిట్స్, జల శక్తి అభియాన్ గురించి చర్చించారు. పనులు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే దినసరి వేతనం 307 రూపాయలు వచ్చేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో చల్లంగి రాంప్రసాద్, ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ చెక్ పోస్ట్ నుండి గంజాయి ఎలా తప్పించారంటే?

సినిమా ట్విస్ట్ మించిన ట్విస్ట్





**అనకాపల్లి, పెనపవర్, జులై 9:** 840 కేజీలు గంజాయి, పోలీస్ చెక్ పోస్ట్ తప్పించేందుకు రెండు కిలోమీటర్ల కాలినడకన కూలీలతో గంజాయి మోత, సాఫీగా బొలెరో వాహనంలో ఏజెన్సీ దాటిన గంజాయి. కట్ చేస్తే సరుకు అనకాపల్లి జిల్లాలో పోలీసులకు పట్టుబడింది.

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అందించిన వివరాల మేరకు...

చింతపల్లి మండలం మామిడి పాలెం గ్రామానికి చెందిన సుక్రీ అర్జున్ తన స్నేహితుడైన కొదమ నాగరాజు, పాంగీ అర్జునరావు, వంతల సురేష్ అను వ్యక్తులతో ఒరిస్సా లోని జనబ ప్రాంతం లో గంజాయి ని కొను గోలు చేసి సమీపంలోని ఉయ్యాల బ్రిడ్జ్ వద్ద బొలెరో వాహనం లో మొత్తం 840 కేజి ల గంజాయిని, 20 బస్తాలతో లోడ్ చేయించి ధారకొండ, చింతపల్లి మీదగా డౌనూరు తీసుకువచ్చి, డౌనూరు చెక్ పోస్ట్ కు ముందు పోలీసులకు దొరకకుండా రెండు కిలోమీటర్ల మేర కూలీల సహాయంతో తోటలలో ఉన్న కాలిబాట ద్వారా మోయించి డౌనూరు చెక్ పోస్ట్ దాటిన తరవాత తిరిగి అదే బొలెరోలో లోడ్ చేశారు. అక్కడినుండి అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, తాళ్ళపాలెం మీదగా కర్ణాటక కు తీసుకువెళ్తుండగా నక్కపల్లి మండలం, వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద పోలీసులకు అందిన సమాచారం మేరకు గంజాయిని నలుగురు నిందితులను, పట్టుకోవడం జరిగింది. పట్టుబడ్డ గంజాయి విలువ 42 లక్షలు ఉంటుందని అంచనా. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతర నిందితులను కూడా పట్టుకోవడానికి ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసినట్టు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

## సిఎస్ పి లో అక్రమాలు అరికట్టాలి

- బ్యాంకు మేనేజర్లకు ఫిర్యాదు
- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం.
- గిరిజన సంఘం నేతలు ఎం ఎం శ్రీను, మఠం నరసింగరావు పడాల్, గసిరాందొర.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 09.** ప్రైవేట్ కస్టమర్ సర్వీస్ పాయింట్స్ ( సీఎస్ పి)లో అక్రమాలు అరికట్టాలని గిరిజన సంఘం, సిపిఎం పార్టీ నాయకులు స్టేట్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకు మేనేజర్ లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ.. సీఎస్ పిల ద్వారా ప్రజలు నష్టపోతున్నారని, మండలంలో ఉన్న స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ తో పాటు గ్రామీణ వికాస్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లకు లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేశామన్నారు. ఇటీవల కాలంలో పీఎం జన్మన్ గృహాలకు బిల్లులు, తల్లికి వందనం డబ్బులు గిరిజనుల యొక్క అకౌంట్ లో నుండి తీసుకోవాటానికి మీసేవ లేదా సిఎస్ పి పాయింట్స్ వద్ద 20వేల నుండి 50 వేల వరకు బ్యాలెన్స్ ఉంటే రైతులు10 వేలు డ్రా చేసే క్రమంలో వారికి తెలియకుండా 20వేలు డ్రా చేసి అమాయక ప్రజలను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లకు వివరించమన్నారు. బ్రాంచ్ మేనేజర్ లు, పోలీసులు కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి 1వెయ్యి రూపాయలకు 20 రూపాయల నుండి 30 రూపాయలు వరకు అక్రమంగా వసూలు చేస్తున్నా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లైకోన్, పెసా కమిటీ ఉపాధ్యక్షులు కిలో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తొలి"అడుగు" దూరంలో ఆగిన అబివృద్ధి





**నాయకుల"ఆధిపత్య పోరు"తో వార్డు అభివృద్ధి పనులు వాయిదా**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 9:** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పైబడినా నగర అభివృద్ధి అంతంత మాత్రం గానే ఉంది. రాష్ట్ర రాజధానిలో అసెంబ్లీ సమావేశాలతో బిజీగా గడిపిన ప్రజాప్రతినిధులు. కూటమి ప్రభుత్వం ప్రధానంగా నగర మేయర్ పదవిపై దృష్టి సారించి సుదీర్ఘ చర్చలు సామాజిక బలా బలాలు దేశీయ,విదేశీ విహార యాత్రలతో ప్రజా ప్రతినిధుల అలుకలు బుజ్జగింపులు తీరుస్తూ పావులు కలుపుతూ నగర పాలనను అబివృద్ధి పక్కనపెట్టి కూటమి ప్రభుత్వం. మేయర్ పదవిని చేజిక్కించుకోవడం కూటమి ఆటకు పుల్ స్టాప్ పెట్టారు. సుమారు ఆరు నెలల కాలం జీవీఎంసీ కి పూర్తి స్థాయి కమిషనర్ నుప్రభుత్వం నియమించకపోవడం ఫైల్ కదలక పనుల జాప్యం జరగడమే కాకుండా పరిపాలన ప్రక దారి పట్టింది. తెలుగుదేశం మహానాడు కార్యాక్రమానికి తరలి వెళ్లిన నగరం జాప్రతినిధులు నాయకులు, అధికారులు కూడా మహానాడు కార్యక్రమాలలో బిజీగా గడిపారు. అనంతరం నగర పరిధిలో స్థాయి సంఘ, కౌన్సిల్ సమావేశాలు,మరియు ప్రపంచ యోగ దినోత్సవ ఏర్పాట్లు సమీక్షలు సమావేశాలతో ప్రధానమంత్రి ముఖ్యమంత్రి పర్యటనతో బిజీ,అనంతరం సింహాచల దేవస్థానం ప్రమాద ఘటనలు, అంతలోనే సింహాచలం గిరి ప్రదక్షిణ ఏర్పాట్ల లో నిమగ్నమైన ప్రజా ప్రతినిధులు అధికారులు నగరం పరిధిలో జరిగే పలు అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. కోర్టు ప్రభుత్వ ఏర్పడి సంవత్సర కాలం దాటిన సందర్భంగా ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలను అమలు తీరును తెలియపరుస్తూ ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలు వార్డులలో నిర్వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ జోన్ 2 పరిధి 13 వ వార్డు లో గత ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలో కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులకు ప్రారంభించిన కూటమి. 13వ వార్డు అభివృద్ధి పనులకు తొలి "అడుగు" దూరంలోనే ఆగిన అబివృద్ధి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నాలుగు రోజుల క్రితం వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలకు ముహూర్తం ఖరారు అయింది. శంకుస్థాపన జరిగే ప్రాంతాలలో గుర్తించి ఏర్పాటు చేస్తున్న సమయంలో వాయిదా వేయడం స్థానిక నాయకులో ఐక్యత లోపం కానవస్తుంది. మీ గ్రూపులు మాట దేవుడు ఎరుగు వార్డు అభివృద్ధికి మీరు అడ్డు రావద్దని ప్రజలు నాయకుల తీరును తప్పుపడుతున్నారు. ఇంతవరకు 13వ వార్డులో కూటమి నాయకులలో గ్రూపుల వర్గ పోరు తారాస్థాయికి చేరుతున్నాయి. ఎవరి మాటను కాదనలేక స్థానిక శాసనసభ్యులు తల పట్టుకుంటున్నారు. నాయకుల తీరుతో పార్టీ పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లె అవకాశం ఉంది. ప్రజలు కూడా నాయకుల తీరును గమనిస్తున్నారు.



ఇదిలా ఉండగా ఇతర ఇతర వార్డుల్లోనే కాక 13 వ వార్డు కార్యక్రమాలలో పాల్గొంటున్న శాసనసభ్యులకు వార్డు అభివృద్ధి కార్యక్రమాలు వాయిదా వేయడం సమంజసం కాదని అభివృద్ధి పనులకు నాయకులు అడ్డు తగలడం సరికాదని, జీవీఎంసీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ వార్డు అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ప్రజలు నాయకులకు సూచిస్తున్నారు.

# జీకే వీధిలో కార్మికుల సమ్మె- అధిక సంఖ్యలో పాల్గొన్న కార్మికులు






- దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్యాచరణ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 9:** దేశవ్యాప్తంగా కొనసాగుతున్న కార్మిక సమ్మెలో భాగంగా బుధవారం జీకే వీధి మండల కేంద్రంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించిన ఈ కార్యక్రమంలో కార్మికులు తమ సమస్యలు, డిమాండ్లను గట్టిగా వినిపించారు. ఈ ర్యాలీలో ప్రముఖ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా సీఐటీయూ మండల కార్యదర్శి గడుతురు సత్యనారాయణ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏ. బుజ్జిబాబు(గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు),విఓఏ మండల అధ్యక్షులు, కార్యదర్శులు పుష్ప,సిహెచ్. రామలింగం. అంగనవాడి హెల్పర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎల్. సత్యవతి. గ్రామ సేవకుల సంఘం మండల అధ్యక్షులు పసుపులేటి సూర్యనారాయణ. మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కే. కుమారి, కె. లక్ష్మి పాల్గొన్నారు. వీరు కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగించాలని, ప్రభుత్వాలు వారి సమస్యలకు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో వివిధ రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, లేకపోతే పోరాటాన్ని ముమ్మరం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

# మండల స్థాయిలో మెగా పిటీఎం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.



**అనకాపల్లి,పెనపవ ర్జులై 9:** మండలం, పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి తెలిపారు. అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారులు దివాకర్, కోటేశ్వరరావు లతో బుధవారం కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫారం లతో పాటు బ్యాగులు, బూట్లు, సాక్సులు అందజేసినట్లు చెప్పారు. అలాగే తల్లులు నాటడానికి వీలుగా వివిధ రకాల మొక్కలను అన్ని పాఠశాలకు చేరవేశామన్నారు. తల్లిదండ్రులందరికీ ఇప్పటికే ఆహ్వానాలు అందజేశామన్నారు. అలాగే ఆయా పాఠశాలల పరిధిలోని ప్రజా ప్రతినిధులను ఆహ్వానించామన్నారు. పండుగ వాతావరణం లా పాఠశాలలను సుందరీకరించి సమావేశాలు నిర్వహించడం తో పాటు, అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేయడానికి వీలుగా ఏర్పాటు చేశామని ఆమె వివరించారు.



# గోడ కట్టి ఉప్పెనను ఆపలేరు

**గుంటూరు: పెన్ పవర్ జూలై 9:** ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను పెంచుకుంటుందని, వైయస్ జగన్ చిత్తూరు జిల్లా పర్యటనకు అడుగడుగునా ఆంక్షలు విధించడం దుర్మార్గమని వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ప్రజల ప్రవాహాన్ని, ఉప్పెనను మీరు ఆపలేరు అంటూ వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ ఏం చెప్తే అది పోలీసులు చేస్తారా అని ప్రశ్నించారు. గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ..ఇంకా ఆయనేమన్నారంటే...

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో మామిడి రైతుల పరామర్శకు వస్తున్న వైయస్ జగన్ సమావేశానికి హాజరవుతున్న రైతులపై

ప్రభుత్వం అడుగడునా ఆంక్షలు విధిస్తున్నారు. వైయస్ జగన్ పర్యటన ఖరారు అయినప్పటి నుంచి ప్రభుత్వం సుమారు మూడువేల మందికి నోటీసులు ఇప్పించింది. చివరకు పెట్రోల్ బంకు దగ్గర కూడా పోలీసులను కాపలా పెట్టి ఎవరికీ పెట్రోల్ కూడా అమ్మడానికి వీల్లేదని ఆంక్షలు పెట్టడం దారుణం. అనేక మంది నాయకులను అరెస్టు చేశారు, చాలా మందిని గృహ నిర్భందంలో పెట్టారు. ఇక వైయస్ జగన్ హెలీ ప్యాడ్ వద్ద లాఠీ ఛార్జీ కూడా చేశారు.

**వైయస్ జగన్ ను అడ్డుకోవడమే వారి లక్ష్యం**

ఉప్పెనలా వస్తున్న వైయస్ జగన్‌ను అడ్డుకోవడమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యంగా మారింది. అందుకే పోలీసులు యంత్రాంగం ద్వారా తన అరాచకాన్ని ఆచరణలో పెట్టింది. బంగారుపాళ్యంలో వేలాది మంది పోలీసులను నియమించి ప్రతి గ్రామంలోనూ పోలీస్ పికెట్ పెట్టారు. మార్కెట్ యార్డుకు వెళ్లకుండా, హెలీప్యాడ్ దగ్గరకు పోనీయకుండా, వైయస్ జగన్ నుని చూసి చేయి కూడా ఊపడానికి అవకాశం లేని విధంగా నిర్భంధిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి సమావేశానికి జనాలను సమీకరించాల్సిన అవసరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లేదు. అయినా కూడా జనాన్ని సమీకరిస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఎస్పీ ఏ విధంగా చెబుతారు? మంత్రి నారా లోకేష్ ఏం చెబితే అది చేయడానికేనా ఎస్పీ ఉన్నది? లోకేష్‌కు చెంచాగా కాదు, చట్టబద్ధమైన పాలన సాగించాల్సిన ఐపీఎస్‌గా ఆయన పనిచేయాలి. రైతులను పరామర్శించడం వల్ల ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగి ఆ రైతులను ఆదుకుంటుందన్న సదుద్దేశ్యంతో వారిని పరామర్శించడానికి వైయస్ జగన్ వెళ్ళారు. ఒక మాజీ ముఖ్యమంత్రి రైతులను పరామర్శించడానికి కూడా ఇన్ని ఆంక్షలు, అడ్డంకులు విధిస్తున్నారు. మీ అంతట మీరే ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకుంటున్నారు. బంగారుపాళ్యంలో 116 దుకాణాలకు నోటీసులు జారీ చేసారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఈ ఆర్ పురం మండలం వైయస్సార్సీపీ నేతలను చిత్తూరు జిల్లా పోలీస్ ట్రైనింగ్ క్యాంపులో పెట్టి రాకుండా అడ్డుకున్నారు. ఆటోలు, ట్యాక్సీలకూ నోటీసులిచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో వచ్చిన వారిని కూడా దించి మరీ అడగడం సరికాదన్నారు.